సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం, 24, సెప్టెంబర్, 2022

మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి

- ఎస్పీ సతీష్‌కుమార్
- మావోయిస్టు దళ సభ్యుడు లొంగుబాటు
- లొంగిపోయే వారికి ప్రభుత్వ పరంగా సాయం



8లో

విద్యార్థి దశ నుంచి.. సేవా స్ఫూర్తి

8లో

- విస్తృతంగా జాతీయ సేవా పథకం సేవలు
- నేడు ఎన్ఎస్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం



న్యూస్‌రీల్

108లో ప్రసవం



108 వాహనంలో శిశువు, తల్లి

హుకుంపేట : కొట్నాపల్లి పంచాయతీ సీకాయిపుట్టు గ్రామానికి చెందిన గర్భిణి డి.వసంత కుమారి శుక్రవారం 108 వాహనంలో ప్రసవించింది. ఆమెకు పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనంలో తీసుకువెళ్తుండగా మార్గం మధ్యలో ఆమె శిశువుకు జన్మనిచ్చింది. ప్రాథమిక వైద్యం అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి సిబ్బంది తరలించారు.

ఎంపీ మాధవికి సత్కారం



ఎంపీ మాధవిని సత్కరిస్తున్న ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు, తదితరులు

సాక్షి,పాడేరు : ఇటీవల కేంద్ర కాఫీ బోర్డు సభ్యురాలిగా నియమితులైన అరకు ఎంపీ గొడ్డేటి మాధవిని శుక్రవారం పాడేరులోని ఆమె క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, మాజీ మండల అధ్యక్షుడు కూడా సింహాచలం, ఇరడాపల్లి సర్పంచ్ గుల్లెలి అశ్విజ, ఐనాడ సర్పంచ్ భీమలమ్మ, యువజన విభాగం నేత, లింగమూర్తి, పార్టీ నాయకులు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ బాలయ్యదొర, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ దృష్టికి ముంపు సమస్య



వినతిపత్రం ఇస్తున్న ప్రజాప్రతినిధులు

కూనవరం: ఇటీవల సంభవించిన గోదావరి వరదల్లో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన బాధితులను ఆదుకోవాలని ప్రజాప్రతినిధులు కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కోరారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో కలెక్టర్ కొద్దిసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యురాలు గుజ్జా విజయ ,ఎంపీపీ పాయం రంగమ్మ, వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య ,సర్పంచులు కారం పార్వతి ,సున్నం అభిరామ్,తెల్లం నిరోషా,నూపా వెంకన్నబాబు,కట్టం లక్ష్మి,ఎంపీటీసీ సభ్యులు గారపాటి వెంకటేశ్వరరావు,మడకం నాగరాణి,దర్ముల అమ్మాజీ,, సొసైటీ అధ్యక్షుడు నోముల కొండలరావు తదితరులు వివిధ అంశాల పైన వినతి పత్రాలు అందజేశారు. ప్రధానంగా గోదావరి వరదల్లో దెబ్బతిన్న ప్రతీ ఇంటికీ రూ.10 వేలు నష్టపరిహారం ఇవ్వాలని, రైతులకు రాయితీపైన వ్యవసాయ పరికరాలు అందచేయాలని, సొసైటీ రుణాలు మాఫీ చేయాలని కోరారు.కోతులగుట్ట నుంచి ఏడుగురాళ్ల పల్లి రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని , సీహెచ్‌సీల్లో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. ముంపు గ్రామాలను 41 కాంటూరు పరిధిలో చేర్చాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అక్షరమంత అందంగా..



అన్ని వసతులతో కూడిన భోజనశాల భవనం

అంచనా వ్యయం	రూ.376.40 లక్షలు
విస్తీర్ణం	14,926 చదరపు అడుగులు
డార్మెటరీ	4088 చదరపు అడుగులు
రెండవ డార్మెటరీ	647 చదరపు అడుగులు
టాయ్‌లెట్ బ్లాక్	4088 చదరపు అడుగులు
భోజనశాల	2015 చదరపు అడుగులు



జైపూర్ రోడ్డు జంక్షన్‌లో ఆధునిక వసతులతో నిర్మించిన కిల్లోగుడ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల భవనం

కార్పొరేట్ పాఠశాలను తలపించేలా అధునాతన వసతులు.. విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెంచేలా గోడలపై చిత్రాలు.. చుట్టూ ఆహ్లాదకర వాతావరణం.. ఇదీ కిల్లోగుడ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల స్వరూపం. ఇందుకోసం ప్రభుత్వం రూ. రూ.376.40 లక్షలు వెచ్చించి అందుబాటులోకి తెచ్చింది. అరకు సంత సమీపంలోని జాతీయ రహదారికి ఆనుకుని జైపూర్ జంక్షన్ రోడ్డులో 14,926 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించింది. విశాఖకు చెందిన చెందిన దత్తసాయి కన్‌స్ట్రక్షన్ సంస్థ పూర్తిస్థాయి నాణ్యత ప్రమాణాలతో గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణలో పాఠశాల భవనం, భోజనశాల నిర్మాణం చేపట్టింది. ఇక్కడ 3 నుంచి 10వ తరగతి వరకు ఇంగ్లిష్ మీడియం చదివే 300 మంది గిరిబాలికలకు పూర్తిస్థాయిలో వసతులు అందుబాటులో ఉన్నాయి. ఈ భవనాల నిర్మాణ సమయంలో ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ ఈ మార్గంలో వెళ్లినప్పుడల్లా పర్యవేక్షించి సూచనలు చేసేవారు. అతిత్వరలో ఈ భవనాన్ని ప్రారంభించేందుకు కలెక్టర్ సుమిత్‌కుమార్, ఐటీడీఏ పీవో ఏర్పాట్లు చేస్తున్నారు. అన్ని తరగతి గదుల్లోను ఫ్యాన్లతో పాటు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించారు. వంటగదితోపాటు భోజనశాలకు ప్రత్యేక భవనం నిర్మించారు. విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేలా చిత్రాలతో భవనాల గోడలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. **– సాక్షి, పాడేరు**



గదుల్లో ఫ్యాన్లు



ఆశ్రమ పాఠశాలలో వాష్ బేసిన్లు

స్పందన అర్జీలు సత్వరమే పరిష్కారం

- ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ
- 50 వినతుల స్వీకరణ
- అయా సమస్యల పరిష్కారానికి హామీ



స్పందనలో గిరిజనుల సమస్యలు వింటున్న ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ

సాక్షి,పాడేరు : అర్జీలు వెంటనే పరిష్కరించిన స్పందన ప్రయోజనం ప్రజలకు చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ సూచించారు. స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో శుక్రవారం ఆయనతోపాటు సబ్‌కలెక్టర్ వి.అభిషేక్, డీఆర్వో బి.దయానిధి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలనుంచి 50 వినతులు స్వీకరించారు. వీటిని సంబంధిత అధికారులకు అందజేసి త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఐటీడీఏ పీవో, సబ్ కలెక్టర్, డీఆర్వో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో ఎం.వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ డీడీ కొండలరావు, పలు శాఖల ఈఈలు డీవీఆర్ఎం రాజు, కె.లావణ్య కుమార్, బాలసుందరబాబు, డీఎల్పీవో పీఎస్ కుమార్, జీసీసీ డీఎం పార్వతమ్మ, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

చట్ట ప్రకారం నిర్వాసితులకు పరిహారం

- కలెక్టర్ సుమిత్‌కుమార్
- 41 కాంటూర్‌లో చేర్చాల్సిన గ్రామాలపై నివేదిక
- సమస్యలు పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రభుత్వం



మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

కూనవరం : పోలవరం నిర్వాసితుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, 2013 చట్ట ప్రకారమే నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లిస్తామని కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. కూనవరం బస్టాండు సెంటర్‌లో వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటైన పోలవరం నిర్వాసితుల సభలో ఆయన మాట్లాడారు. పోలవరం నిర్వాసితుల కష్టాలను ఇటీవల సంభవించిన గోదావరి వరదల్లో తాను కళ్లారా చూశానని, 25రోజుల పాటు విలీన మండలాల్లోనే ఉండి వరద బాధితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తూ సాధ్యమైనంత మేరకు సహాయ సహకారాలు అందించామన్నారు. నిర్వాసితుల సమస్యల పట్ల సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, ఎప్పటికప్పుడు వారికి అందుతున్న సాయంపై సీఎం ఆరా తీసేవారని ఆయన తెలిపారు. వరద ముంపుకు గురైన గ్రామాలను 41 కాంటూర్‌లో చేర్చాలని నిర్వాసితులు కోరుతున్నారని, ఇంత పెద్ద ఎత్తున వరద రావడం 1986 తర్వాత ఇదే ప్రథమమని అన్నారు. మండలంలోని గ్రామాలన్నింటిని కాంటూర్ పరిధిలోకి తేవడం రెండు ప్రభుత్వాలతో కూడుకున్న అంశమని, దీనిని నిర్వాసితులు అర్థం చేసుకోవాలన్నారు. 41 కాంటూర్ పరిధిలో రాని గ్రామాలను జీపీఏ సర్వే ద్వారా నిర్ధారించి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. మండలం మొత్తానికి సంబంధించిన అంశంపై కేంద్రానికి ప్రతిపాదనలు పంపనున్నామని కలెక్టర్ వెల్లడించారు. 41 నుంచి 45 కాంటూర్ వరకు ఉన్న రైతులకు ఉన్న భూ సర్వేను వేగవంతం చేస్తామని, సోమవారం నుంచి వీఆర్‌పురం మండలంలో మొదటిసారి చేపడతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వాసితులను పట్టించుకోవడం లేదన్న విషయాన్ని విడిచిపెట్టాలని, నిర్వాసితుల సమస్యలే ప్రధానంగా జరగనున్న క్యాబినెట్‌లో చర్చించనున్నారని కలెక్టర్ తెలిపారు. ఎస్పీ సతీష్‌కుమార్, ఐటీడీఏ పీవో రామశేషు, ఏఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, ఓఎస్డీ కృష్ణకాంత్, తహసీల్దార్ కె.అనసూయ, ఎంపీడీవో ప్రేమ్‌సాగర్, సీఐ గజేంద్రకుమార్, ఎస్ఐ వెంకటేష్ పాల్గొన్నారు.

అర్హులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలు

పోలవరం ప్రాజెక్టు పరిపాలనాధికారి ప్రవీణ్ ఆదిత్య



అర్జీలు స్వీకరిస్తున్న ప్రవీణ్‌ఆదిత్య, సబ్ కలెక్టర్

రంపచోడవరం: పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురవుతున్న నిర్వాసితులు ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని ఇచ్చిన అర్జీలు పూర్తిగా పరిశీలించి అర్హులకు న్యాయం చేస్తామని పోలవరం ప్రాజెక్టు పరిపాలనాధికారి ప్రవీణ్ ఆదిత్య తెలిపారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో శుక్రవారం సబ్ కలెక్టర్ కట్టా సింహాచలంతో కలిసి పోలవరం నిర్వాసితుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత మంది ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని కోరుతూ దరఖాస్తులు ఇచ్చారని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హతను బట్టి ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేస్తామన్నారు. 15 దరఖాస్తులు వచ్చాయని వారిని నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవీపట్నం తహసీల్దార్ వీరభద్రరావు, ఆర్‌అండ్‌ఆర్ అధికారులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

- వారి సంక్షేమానికి అధిక ప్రాధాన్యం
- అరకు ఎంపీ మాధవి, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి
- సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం
- వైఎస్సార్ చేయూత చెక్కుల పంపిణీ



పాడేరులో మహిళలకు వైఎస్సార్ చేయూత చెక్కులను పంపిణీ చేస్తున్న ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ, అరకు ఎంపీ మాధవి, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు

పాడేరు రూరల్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూర్తిగా మహిళల పక్షపాతి అని, వారి ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు అన్నారు. వైఎస్సార్ చేయుత పథకంలో భాగంగా శుక్రవారం మోదకొండమ్మ ఆలయ ప్రాంగణంలో కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. లబ్ధిదారులకు వైఎస్సార్ చేయుత చెక్కులు పంపిణీ చేశారు. లబ్ధిదారులతో కలిసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జై జగన్, థ్యాంక్యూ సీఎం సర్ నినాదాలతో సభా ప్రాంగణం హోరెత్తింది. అరకు ఎంపీ గొట్టేడి మాధవి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల శ్రేయసు కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. కొత్తకొత్త సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సామాన్యుడి కలలను నిజం చేస్తున్నారన్నారు. పాడేరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చేయూత సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇచ్చిన మాట తప్పకుండా ఏటా వైఎస్సార్ చేయుత పథకం ద్వారా అర్హత కలిగిన ఒక్కో మహిళకు రూ.18,750 చొప్పున అందజేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా క్యాలెండర్ రూపొందించి ఎక్కడ అలస్యం చేయకుండా పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సొనారి రత్నకుమారి స్థానిక ఎంపీటీసీలు చిట్టమ్మ, విజయలక్ష్మి, లకే రామకృష్ణపాత్రుడు, సర్పంచ్‌లు సీదరి రాంబాబు, వంతాల రాంబాబు, గబ్బాడ చిట్టిబాబు, లంకెల చిట్టమ్మ, సోమెలి లక్ష్మణరావు, గొల్లోరి నీలకంతం, మాజీ ఎంపీపీ ఎస్వీ రమణమూర్తి, ఎంపీడీవో సాయి నవీన్, వెలుగు ఏపీఎం కళావతి తదితరులు పాల్గొన్నారు.



ఆలయ ప్రాంగణంలో చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరైన లబ్ధిదారులు

మూడు విడతల్లో రూ.244.81 కోట్ల లబ్ధి

ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ

సాక్షి, పాడేరు : వైఎస్సార్ చేయూత పథకంలో జిల్లాలో మూడు విడతల్లో రూ.244.81 కోట్ల మేర అర్హులైన మహిళలకు లబ్ధి చేకూరిందని ఐటీడీఏ పీవో ఆర్.గోపాలకృష్ణ అన్నారు. కుప్పంలో వైఎస్సార్ చేయూత పథకం నగదును సీఎం జగన్‌మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో జమ కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లో వీక్షించారు. అనంతరం చేయూత చెక్కులను ఐటీడీఏ పీవో, అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అరకు ఎంపీ మాధవి మాట్లాడుతూ మూడవ విడతలో జిల్లా వ్యాప్తంగా 50,656 మంది లబ్ధిదారులకు రూ.94.98 కోట్లు మంజూరయ్యాయన్నారు. పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మూడవ విడత చేయూత పథకంలో పాడేరు నియోజకవర్గానికి సంబంధించి 15,680 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.29.40 కోట్లు జమ అయ్యాయని అన్నారు. ట్రైకార చైర్మన్ సతక బుల్లిబాబు, వెలుగు ఏపీడీ మురళి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆదాయం మెరుగు

రాష్ట్ర రైతు సాధికార సంస్థ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్

సాక్షి, పాడేరు : గిరిజన రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంభించడం ద్వారా పెట్టుబడి తగ్గి దిగుబడి పెరిగిందని తద్వారా ఆదాయం మెరుగుపడిందని రాష్ట్ర రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యుటివ్ వైస్ చైర్మన్, ఎక్స్ అఫీసియో ముఖ్య కార్యదర్శి విజయ్‌కుమార్ అన్నారు. జర్మనీ దేశానికి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ, జర్మనీ డెవలప్‌మెంట్ బ్యాంక్ ప్రతినిధులు హైరిస్ హర్డర్, శరవన్‌లతో కలిసి విజయ్‌కుమార్ హుకుంపేట మండలం ఓల్డా పంచాయతీ జాంకరంపుట్టు గ్రామాన్ని శుక్రవారం సందర్శించారు. ఇక్కడ గిరిజన రైతులు చేపట్టిన ప్రకృతి వ్యవసాయంలో పలు పంటల సాగును వారంతా పరిశీలించారు. నేరుగా పంట భూముల వద్దకే వెళ్లి ప్రకృతి వ్యవసాయంలో ఆచరిస్తున్న విధానాలను గిరిజనుల నుంచి తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయంలో నమూనాలన్నింటిని జర్మన్ బృందం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసింది. గిరిజనులతో కలిసి వారు మమేకమయ్యారు. గిరిజన ఆచార అద్దాకుల్లో బృందం సభ్యులు మధ్యాహ్న భోజనం చేశారు. గ్రామస్తులందరితో విజయ్‌కుమార్ సమావేశమయ్యారు. ప్రకృతి వ్యవసాయ పంటల విస్తరణపై అవగాహన కల్పించారు. యంత్ర వినియోగంపై కూడా రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ రాష్ట్ర ప్రతినిధి శ్రీకాంత్, జిల్లా మేనేజర్ మోహన్‌రావు, అడిషనల్ మేనేజర్ భాస్కరరావు, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ దేవుళ్లు పాల్గొన్నారు.



ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ, సబ్ కలెక్టర్‌తో మాట్లాడుతున్న విజయ్‌కుమార్



జాంకరంపుట్టులో ప్రకృతి వ్యవసాయ నమూనాలను పరిశీలిస్తున్న జర్మన్ ప్రతినిధులు

ఐటీడీఏ సందర్శన

సాక్షి,పాడేరు : రాష్ట్ర రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యుటివ్ వైస్ చైర్మన్ ఎక్స్ అఫీసియో ముఖ్యకార్యదర్శి(ప్రకృతి వ్యవసాయం) శుక్రవారం సాయంత్రం ఐటీడీఏను సందర్శించారు. ఇక్కడ ఐటీడీఏ పీవో ఆర్.గోపాలకృష్ణ సబ్ కలెక్టర్ వి.అభిషేక్‌లు పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించేందుకు ఐటీడీఏ కూడా అన్ని విధాలా చర్యలు తీసుకోవాలని విజయ్‌కుమార్ వారికి సూచించారు.

ఏవోబీలో విస్తృత తనిఖీలు



సీలేరు సరిహద్దులో తనిఖీలు చేస్తున్న పోలీసులు



పెదబయలులో మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలిసిన వాల్ పోస్టర్లు



ఏరియా డామినేషన్ చేస్తున్న సీఆర్‌పీఎఫ్ బలగాలు

సీలేరు : సీలేరు అటవీ ప్రాంతంలో ముమ్మరంగా తనిఖీలు జరుగుతున్నాయి. సరిహద్దు దాటుతున్న వాహనాలు తనిఖీ చేస్తున్నారు. కొత్త వ్యక్తుల కదలికలపై ఆరా తీస్తున్నారు. అటవీ ప్రాంతంలో మరోపక్క జోరుగా కూంబింగ్ చర్యలు చేపడుతున్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం తెల్లవారు జామున సీలేరులో పలు ప్రాంతాల్లోని గోడలపై మావోయిస్టులారా.. మా జిల్లాకు రావొద్దంటూ అల్లూరి ఆదివాసీ యువజన సంఘం పేరిట గోడపత్రికలు అతికించారు.

పెదబయలు: పెదబయలు, గోమంగి,లక్ష్మీపేట,కిముడుపల్లి,కొత్తపుట్టు గ్రామాల్లో మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు అల్లూరి ఆదివాసీ యువజన సంఘం పేరుతో వెలిశాయి.

ముమ్మర తనిఖీలు

గూడెంకొత్తవీధి : మావోయిస్టుల ఆవిర్భావ వార్షికోత్సవాల నేపథ్యంలో మండలంలోని అన్ని ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని సీఐ అశోక్‌కుమార్ తెలిపారు. జి.కె.వీధి పోలీసు స్టేషన్ పరిధిలోని తీములబంద, నక్కబంద, మల్లికర్జుల, దేరాల తదితర ప్రాంతాల్లో సీఆర్‌పీఎఫ్ బలగాలు ఏరియా డామినేషన్ నిర్వహించాయి. బాంబ్‌స్క్వాడ్‌తో ప్రధాన జంక్షన్లు, కల్వర్టుల వద్ద తనిఖీలు జరిపాయి. అనుమానితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐ అప్పలసూరి, సిబ్బంది ఉన్నారు.

అడ్డతీగల: మావోయిస్టులారా మా అల్లూరి జిల్లాకు రావొద్దు.. మా అభివృద్ధిని అడ్డుకోవద్దు అని పేర్కొంటూ మారుమూల గ్రామాల్లో వారికి వ్యతిరేకంగా గోడ పత్రికలు వెలిశాయి.

కొయ్యూరు : కొయ్యూరు, బూదరాళ్ల రహదారిలో శుక్రవారం మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ ఏరియా డామినేషన్ నిర్వహించారు. వంతెనలు,కల్వర్టులను పరిశీలించారు. పలు గ్రామాలకు వెళ్లే రహదారులను తనిఖీ చేశారు.

దశలవారీగా సమస్యల పరిష్కారం

నిర్వాసితులకు కలెక్టర్ సుమిత్‌కుమార్ హామీ

వీఆర్‌పురం: పోలవరం నిర్వాసితుల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. రేఖపల్లిలోని రెవెన్యూ కార్యాయల పరిధిలో శుక్రవారం నిర్వహించిన నిర్వాసితుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముంపునకు గురైన గ్రామాలను కాంటూరుకు సంబంధం లేకుండా పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి నివేదించామని చెప్పారు. అలాగే ఆర్‌అండ్‌ఆర్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. అలాగే భూ సేకరణ చేపట్టనున్న ప్రాంతంలో 12 ఏళ్ల పైబడి భూమిని సాగుచేసుకుంటున్న గిరిజన రైతులు దానికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకున్నా వారికి చట్ట ప్రకారం భూ హక్కు కల్పిస్తామన్నారు. దాని ప్రకారం వారు భూ పరిహారం పొందే అవకాశం ఉంటుందన్నారు. గ్రామ సభ తీర్మానంతో గిరిజనేతర రైతులు కూడా భూ పరిహారం పొందే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.నిర్వాసితులతో పాటు వారి సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వైఎస్సార్‌సీపీనేతలు వినతిపత్రాలు అందజేశారు. ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్, ఓఎస్డీ కృష్ణకాంత్, ఏఎస్పీ మహేష్‌రెడ్డి, చింతూరు ఐటీడీఏ పీవో రామశేషు, తహసీల్దార్ ఎస్.శ్రీధర్, నలహామండలి సభ్యుడు ముత్యాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాచర్ల గంగులు, జెడ్పీటీసీ సభ్యుడు వాళ్ల రంగారెడ్డి, ఎంపీపీ కారం లక్ష్మి పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నిర్వాసితులు

మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి

చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం జగ్గారంకు చెందిన మావోయిస్టు దళ సభ్యుడు మడకం అడమయ్య అలియాస్ రింకు శుక్రవారం జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఎదుట లొంగిపోయాడు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు, సదుపాయాలను సద్వినియోగం చేసుకుని మావోయిస్టులంతా జనజీవన స్రవంతిలో కలవాలని, తద్వారా సమాజాభివృద్ధితో పాటు కుటుంబాల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. లొంగిపోయిన దళ సభ్యుడికి ప్రభుత్వ పరంగా రావాల్సిన అన్ని రాయితీలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఓఎస్డీ జి.కృష్ణకాంత్, చింతూరు ఏఎస్పీ మహేశ్వర రెడ్డి, ఎటపాక సీఐ గజేంద్రకుమార్, ఎస్ఐ పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచి.. సేవా స్ఫూర్తి

- విస్తృతంగా జాతీయ సేవా పథకం సేవలు
- నేడు ఎన్ఎస్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం

సాక్షి, పాడేరు : సమాజ సేవే ధ్యేయంగా ఎన్ఎస్ఎస్ పనిచేస్తోంది. విద్యార్థి దశ నుంచే యువతకు సమాజ అభివృద్ధి, సేవపై అవగాహన కల్పిస్తూ, విస్తృత కార్యక్రమాలు చేస్తూ జాతీయ సేవా పథకం..సేవ పథంలో సాగుతోంది. ఏటా సెప్టెంబర్ 24న జాతీయ సేవా పథకం దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా పండగలా జరుపుకుంటారు. భారత జాతిపిత మహాత్మగాంధీ ఆలోచనలకు అనుగుణంగా 1969 సెప్టెంబర్ 24న అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి వీకేఆర్‌వీ రంగారావు దేశ వ్యాప్తంగా 37 యూనివర్సిటీల పరిధిలోని కళాశాలల్లో 4వేల మంది విద్యార్థులతో రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జాతీయ సేవా పథకాన్ని(ఎన్ఎస్ఎస్) ప్రారంభించారు.

సమాజ సేవే లక్ష్యంగా

అల్లూరి జిల్లా రంపచోడవరం డిగ్రీ కళాశాలలో రెండు ఎన్ఎస్ఎస్ యూనిట్లు, చింతూరులో- ఒకటి, పాడేరులో-రెండు, చింతపల్లిలో-రెండు, కొయ్యూరులో-రెండు, అరకులోయలో- మూడు యూనిట్లు పనిచేస్తున్నాయి. ఒక్కో యూనిట్‌కు 100 మంది చొప్పున విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వలంటీర్లుగా పనిచేస్తు సమాజ సేవ అందిస్తున్నారు. ఏడాదిలో 120 గంటల పాటు సేవ చేయలనే లక్ష్యంతో కార్యక్రమాలు చేపడుతున్నారు.దత్తత గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాల, రక్తదాన శిబిరాల నిర్వహణతో పాటు పారిశుధ్యం, పచ్చదనం కూడా అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. నిరక్షరాస్యత, బాల్య వివాహాలు, బాల కార్మిక నిర్మూలనపై విస్తృత కార్యక్రమాలు చేస్తున్నారు. విద్య, మనో వికాసం, ఉపాధి, పర్యావరణ, ఆరోగ్య పరిరక్షణ, రక్తదానం తదితర అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నారు.



వంతాడపల్లి తోటల్లో చెత్త తొలగిస్తున్న పాడేరు డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు ప్రోత్సాహకాలు

దేశ వ్యాప్తంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సేవలకు పోస్టు గ్రాడ్యుయేషన్ సీట్లలో ఒకశాతం రిజర్వేషన్‌తో పాటు విద్యార్థుల చదువుల్లో 5 మార్కులు అదనంగా కల్పిస్తున్నారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు రిపబ్లిక్ డే పరేడ్‌తో పాటు జాతీయ స్థాయిలో జరిగే యువజన ఉత్సవాలు తదితర కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నారు. జాతీయస్థాయిలో అత్యుత్తమ పనితీరు కనబర్చిన రెండు యూనివర్సిటీలకు ఏటా రూ.5లక్షలు, జ్ఞాపిక, ప్రశంసాపత్రాలు, 10 ఉత్తమ కళాశాలలకు రూ.2లక్షలు, 10 మంది ఉత్తమ పీవోలకు రాష్ట్రపతి సేవా మెడల్, రూ.1.50లక్షలు, 30 మంది వలంటీర్లకు లక్ష రూపాయలు, మెడల్, ప్రశంసాపత్రాలను ఏటా సెప్టెంబర్ 24వ తేదిన రాష్ట్రపతి చేతుల మీదుగా అందించనున్నారు. అల్లూరి జిలాల్లో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు చేస్తున్న సేవా కార్యక్రమాలు, సమాజాభివృద్ధికి గిరిజనులు అభినందిస్తున్నారు.

సేవా కార్యక్రమాలు విస్తృతం



ఎన్ఎస్ఎస్ యూనిట్ల ద్వారా వలంటీర్లు విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలను వలంటీర్లు చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నారు. వారికి అభినందనలు.

– డాక్టర్ వనుము చిట్టిబ్బాయి, ప్రిన్సిపాల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాడేరు

సంతోషంగా ఉంది



ఎన్ఎస్ఎస్ యూనిట్‌లో ప్రోగ్రాం అధికారిగా పనిచేయడం చాలా సంతోషంగా ఉంది. సేవా కార్యక్రమాలు రక్తదాన శిబిరాలు నిర్వహించడంతో గిరిజనులకు మేలు జరుగుతోంది. వలంటీర్లు చదువుతో పాటు సమాజాభివృద్ధిలో భాగస్వాములవడంతో వారి ఉన్నత భవిష్యత్తు నిర్మాణానికి ఎంతో దోహదం చేస్తాయి.

– జి.గౌరీశంకర్‌రావు, ఎన్ఎస్ఎస్ పీవో, పాడేరు

సేవతోనే ఆనందం



గ్రామాలను దత్తత తీసుకొని సేవా కార్యక్రమాలు చేస్తున్నాం. గిరిజనులకు సేవ చేయడం చాలా ఆనందంగా ఉంది. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు అక్షరాస్యత శాతం పెంచేందుకు సదస్సులు నిర్వహస్తున్నాం.కోవిడ్ నియంత్రణలో చురుగ్గా పనిచేశాం. వ్యాక్సినేషన్ కార్యక్రమంలో అందరూ పాల్గొన్నాం.

– ఎస్.దివ్య భారతి, బీఎస్సీ, ఎన్ఎస్ఎస్ వలంటీర్

మ్యుటేషన్ ప్రక్రియ వేగవంతం

జాయింట్ కలెక్టర్ శివప్రసాద్

రంపచోడవరం: ఏజెన్సీలోని గిరిజనుల భూములకు మ్యుటేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జె శివప్రసాద్ అధికారులను ఆదేశించారు.రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్‌తో కలిసి స్పెషల్ కలెక్టర్‌లు, తహసీల్దార్‌లు, వ్యవసాయశాఖ ఏడీలతో సమీక్ష శుక్రవారం సమావేశం నిర్వహించారు. జేసీ శివప్రసాద్ మాట్లాడుతూ వారంలో రెండు గ్రామాల్లో రైతులు సమావేశం నిర్వహించి సర్వే నంబర్ల ఆధారంగా మ్యూటేషన్ చేయాలని ఆదేశించారు. గ్రామ సచివాయ పరిధిలో ముందుగా వంద మ్యుటేషన్‌లు చేయాలన్నారు. గతంలో మ్యుటేషన్ కోసం వచ్చిన దరఖాస్తులను తిరస్కరిస్తే వాటిని పరిశీలించి, అర్హతను బట్టి రైతులకు న్యాయం చేయాలని తెలిపారు. వివరాలను రిజిష్టర్‌లో పొందుపరచాలని ఆదేశించారు. గిరిజన రైతులకు పట్టాల పంపిణీ తదితరు వివరాలపై ఆరా తీశారు. ఓటరు కార్డుకు ఆధార్ లింకు విధానాన్ని వివరించారు. ప్రతి వీఆర్ఓ గ్రామ సచివాలయంలో హాజరు వేయాలని ఆదేశించారు. పట్టాల సమస్య పరిష్కారానికి భూములకు ఈకేవైసీ చేయాలన్నారు. స్పందన ద్వారా వచ్చిన అర్జీలపై సమీక్షించారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శివప్రసాద్

ఈ–క్రాప్ నమోదు పురోగతిపై చర్చించారు. వ్యక్తిగత మరుగుదొడ్లకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. గిరిజనుల భూముల రీసర్వేకు పైలెట్ ప్రాజెక్టుగా గోగుమిల్లి గ్రామాన్ని ఎంపిక చేసినట్టు సబ్ కలెక్టర్ సింహాచలం తెలిపారు. గిరిజనుల భూములు మాత్రమే మ్యుటేషన్ జరుగుతుందన్నారు. ఎస్‌డీసీలు ఎం.వెంకటేశ్వరరావు, సుబ్బారావు, స్వామినాయుడు, సత్యనారాయణ, జిల్లా సర్వే అధికారి వై.మోహనరావు, డీఎస్ఓ శ్రీవారి, డీఎస్ఐ దేవేంద్రుడు, తహసీల్దార్లు ప్రసాద్, శ్రీమన్నారాయణ, సుబ్రహ్మణ్యం, ఏడీఏ చౌదరి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు



మాట్లాడుతున్న ఏఎస్పీ ప్రతాప్ శివ కిషోర్

చింతపల్లి : చెరపల్లి గ్రామంలో గంజాయి సాగు చేస్తున్న గిరిజనుడిని అరెస్ట్ చేశామని స్థానిక ఏఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ శుక్రవారం తెలిపారు. పరివర్తన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం వివిధ రకాల పంటల సాగుకు గిరిజనులను ప్రోత్సహిస్తుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని చట్ట వ్యతిరేక పంటల సాగుకు దూరంగా ఉండాలన్నారు. చెరపల్లిలో సాగు చేస్తున్న గంజాయిని గిరిజన మహిళలే ధ్వంసం చేశారని ఆయన తెలిపారు. ఎవరైనా గంజాయి సాగు చేస్తే భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా చేయడం జరుగుతుందన్నారు.

తెలంగాణ మద్యం తరలిస్తున్న నలుగురి అరెస్టు



తెలంగాణ మద్యంతో పట్టుబడిన యువకులు

రంపచోడవరం: చింతూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని డొంకరాయిలో అక్రమంగా తరలిస్తున్న 29 తెలంగాణ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నరసింహమూర్తి తెలిపారు. తెలంగాణ కోదాడ నుంచి ఏపీలోని లంబసింగికి నలుగురు వ్యక్తులు మద్యం బాటిళ్లు తరలిస్తుండగా పట్టుకున్నట్టు ఆయన తెలిపారు. డొంకరాయి బస్‌షెల్టర్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా వారిని అదుపులోకి తీసుకుని సోదా చేశామన్నారు. వారి నుంచి మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశామని ఆయన వివరించారు.

టేకు దుంగలు స్వాధీనం



అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్న టేకు కలప దుంగలు

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి ఫారెస్ట్ సెక్షన్ లాగారాయి పరిధిలోని శరభవరం వద్ద అల్లిమొదలు వనాల్లో స్మగ్లరు నరికి వదిలిపెట్టిన టేకు కలప దుంగలను స్థానిక అటవీ అధికారులు స్వాధీనం చేసుకొన్నారు. అటవీక్షేత్రాధికారి అబ్బాయిదొర అందజేసిన వివరాల ప్రకారం గురువారం అర్ధరాత్రి అధికారుల బృందం గస్తీ చేస్తుండగా టేకు ప్లాంటేషన్‌లో స్మగ్లర్ల తరలించేందుకు సిద్ధం చేసిన దుంగలు కనిపించాయని, వాటి మార్కెట్ విలువ సుమారురూ.46,840 ఉంటుందన్నారు. తమను చూసిన స్మగ్లర్లు అక్కడి నుంచి పరారయ్యారని చెప్పారు. స్వాధీనం చేసుకున్న 12 టేకు దుంగలను స్థానిక అటవీకార్యాలాయానికి తరలించామని ఎఫ్ఎస్ఓ డీఎస్ఎన్. మూర్తి చెప్పారు. దాడిలో ఎఫ్‌బీఓలు అప్పారావు, ఆనంద్, విజయానంద రెడ్డి, కృష్ణ, బేస్ క్యాంపు సిబ్బంది ఉన్నారు.

అక్షరాస్యత, విద్యాభివృద్ధికి కృషి



మహిళా డిగ్రీ కళాశాలకు బెంచీలను అందజేసిన ఓఎన్‌జీసీ ఉన్నతాధికారులు చిత్రంలో పట్టాసి ఫౌండేషన్ ప్రతినిధులు

అరకులోయ : స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు ఓఎన్‌జీసీ సంస్థ బెంచీలు, కుర్చీలు, ఆఫీస్ టేబుళ్లను వితరణ చేసింది. ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్, స్థానిక పట్టాసి ఫౌండేషన్ ప్రతినిధులు మహిళ డిగ్రీ కళాశాలలో ఫర్నీచర్, ఇతర సమస్యలను ఓఎన్‌జీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమిత్‌నారాయణ్, అనుధ నారాయణ్ దంపతుల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో వారు స్పందించి విలువైన సామగ్రిని కళాశాలకు వారు సమకూర్చారు. ఈ సందర్భంగా ఓఎన్‌జీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమిత్ నారాయణ్ మాట్లాడుతూ మహిళల్లో అక్షరాస్యత శాతం పెంచి విద్యాభివృద్ధికి తమ ఓఎన్‌జీసీ సంస్థ ఎంతో కృషి చేస్తోందన్నారు. గిరిజన విద్యార్థినులు బాగా చదువుకొని సమాజానికి విస్తృత సేవలందించాలన్నారు. ఉన్నత విద్య అభ్యసించడంతో బాగా స్థిర పడవచ్చన్నారు. ఓఎన్‌జీసీ సీజీఎం ఆర్ఎం నవీన్, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం నేతలు పట్టాసి జగన్నాథరావు, ప్రసాద్, ప్రిన్సిపాల్ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ పద్మలత, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజారావు, పట్టాసి ఫౌండేషన్ ప్రతినిధులు భాస్కరరావు, సుందరరావు, నారాయణ, జగజ్జీవన్ రావు, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ తరగతి గదులు ప్రారంభం

దుంబ్రిగుడ: అరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓఎన్‌జీసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డిజిటల్ తరగతి గదులను ఓఎన్‌జీసీ ఉన్నతాధికారులు అమిత్ నారాయణ్, అనుధ నారాయణ్, రావు నావేద్ శుక్రవారం ప్రారంభించారు. విద్యార్థులతో మాట్లాడి బోధన తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ డిజిటల్ తరగతులను విద్యార్థులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు విద్యావసరమైన సామగ్రిని అందజేస్తామన్నారు. క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. హెచ్ఎం దివాకర్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అటవీ క్షేత్రాల్లో ట్రైనీ అధికారుల పర్యటన



ట్రైనీ అటవీ అధికారులకు అవగాహన కల్పిస్తున్న రేంజర్

కొయ్యూరు: రాజమండ్రిలో శిక్షణ పొందుతున్న అటవీ సిబ్బంది శుక్రవారం అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలో పర్యటించారు. కాకరపాడు చెక్‌పోస్టు వద్ద వారికి కృష్ణాదేవిపేట రేంజర్ వెంకట్రావు అనేక అంశాలపై అవగాహన కల్పించారు. సెక్షన్ అధికారి సింహాద్రి, లక్ష్మణ్, రాకేశ్ కుమార్, దుర్గప్రసాద్, మధుబాబు ఉన్నారు

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి అటవీక్షేత్ర పరిధిలో ట్రైనీ అటవీ అధికారులు పర్యటించారు. అటవీ క్షేత్రాధికారి అబ్బాయిదొర శిక్షకులకు ఔషధ మొక్కలు, కలపేతర వృక్షజాతి మొక్కలు, నర్సరీ నిర్వహణను వారికి వివరించారు. ఎఫ్ఎస్ఓ మూర్తి, ఎఫ్‌బీఓలు అర్జునుడు, అప్పారావు, ఆనంద్, నాగేశ్వరరావు సిబ్బంది ఉన్నారు.

క్లుప్తంగా

అక్షర భారత్ వలంటీర్లకు నియామక పత్రాలు



నియామకపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ

డుంబ్రిగుడ: వెలుగు కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మండల పరిధిలోని పంచాయతీల్లో నియమించిన అక్షర భారత్– అక్షర వెలుగు ప్రాజెక్టు వలంటీర్లకు నియామకపత్రాలను ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ అందజేశారు. వారు మాట్లాడుతూ నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి చేయాలన్నారు. ఎంపీడీవో నాగేశ్వరరావు, అక్షర భారత్ జిల్లా కో–ఆర్డినేటర్ రామారావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

శివారు గ్రామాలకు రహదారులు



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న అరకు ఎంపీ మాధవి, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

జి.మాడుగుల: సింగర్బ పంచాయతీ ఎం.నిట్టాపుట్టు నుంచి పూలగొందిక ఉపాధి హామీ పథకం కింద రూ.40లక్షలతో చేపట్టే రోడ్డు నిర్మాణ పనులను అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి శుక్రవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో అన్ని మారుమూల గ్రామాలకు రోడ్లుకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం గిరిజనాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు తమర్బ నరసింగరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువుపై తల్లిదండ్రుల శ్రద్ధ అవసరం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం

అరకులోయ రూరల్: స్థానిక గురుకులం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థుల చదువుపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. సెలవుల అనంతరం విద్యార్థులను సకాలంలో పాఠశాలకు పంపాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత లక్ష్యాలు చేరుకోవచ్చన్నారు. విద్యా కమిటీ చైర్మన్ ఏలేశ్వరరావు, ఉపాధ్యాయులు రాజు, రమణ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం



బోరు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ వెంకటరమణ

కొయ్యూరు: ఆడాకుల పంచాయతీలో జల్‌జీవన్ మిషన్ ద్వారా చేపట్టనున్న బోరు నిర్మాణ పనులకు వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆడాకులలో రూ.6లక్షలతో బోరు పనులు చేపడుతున్నామని, దీంతో గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం కానున్నట్టు చెప్పారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చొరవతో గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. సర్పంచ్ అప్పారావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గజ్జయ్యదొర, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ



పౌష్టికాహారం అందజేస్తున్న డాక్టర్ ఉమామహేశ్వరరావు, ట్రస్టు ప్రతినిధులు

చింతపల్లి : స్థానిక కమ్యూనిటి ఆస్పత్రిలో వీకే చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు వ్యవస్థాపకుడు ఎస్.విజయ్‌కుమార్, కుమారి సహకారంతో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉమామహేశ్వరరావు గర్భిణులు, రోగులకు పౌష్టికాహారం అందజేశారు. జాన్, ప్రసాద్, సీమరాజు తదితరులు పాల్గొన్నారు.

గిరిగ్రామాల రహదారులకు మోక్షం

- శివారు గ్రామాల్లోనూ రోడ్ల పనులు
- కోట్లాది రూపాయల నిధులు
- గిరిజనుల హర్షాతిరేకాలు



అభివృద్ధి చెందిన కటిక జలపాతానికి వెళ్లే రహదారి



సుంకరమెట్ట రహదారి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ(ఫైల్)

అరకులోయ రూరల్: ఏజెన్సీ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. కొన్నేళ్లుగా కనీస మౌలిక సదుపాయాలకు నోచుకోని అనేక గ్రామాల్లో ప్రభుత్వం చొరవతో ప్రస్తుతం తారురోడ్లు, తాగునీటి తదితర పనులు జోరుగా జరుగుతున్నాయి. శివారు గ్రామాల్లో సైతం రహదారుల ఏర్పాటు రవాణా సుగమమవుతోంది. గత టీడీపీ హయాంలో ఏజెన్సీలో కనీస అభివృద్ధి జరగలేదు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏజెన్సీలో అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్నారు. ప్రస్తుతం అరకు, పాడేరు, రంపచోడవరం నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి జోరందుకుంది. అరకులోయ మండలంలో 14 గ్రామ పంచాయతీల పరిధిలో 15 గ్రామాల రహదారులకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ చొరవతో నిధులు మంజూరయ్యాయి. పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

రహదారి పనులు, నిధుల వివరాలు:

- తోటవలస నుంచి బొరచింత వరకు రోడ్డుకు రూ.44లక్షలు
- చోర్‌పాదర్ రహదారి కోసం రూ.65లక్షలు
- తోటవలస – దదదదవలస రూ.73లక్షలు
- బస్కి రోడ్డు– దుంగియపుట్టు రూ.33లక్షలు
- తొరండంబువలస జంక్షన్ నుంచి అంటిపార్తి రూ.133.50.లక్షలు
- దోమలజోరు– రత్తకండి రూ.46 లక్షలు
- ఇరగాయి రోడ్డు– వల్థిపనస వరకు రూ.43లక్షలు
- బోయిగుడ– రేగ వరకు రూ.40 లక్షలు
- గొందివలస నుంచి ఒడిశా సరిహద్దు వరకు రూ.40 లక్షలు
- కొత్తవలస నుంచి బొండం వరకు రూ.33 లక్షలు నిధులు మంజూరయ్యాయి.

రహదారి నిర్మాణలపై ప్రత్యేక దృష్టి



అతి మారుమూల గ్రామల సైతం రహదారులు నిర్మిస్తున్నాం. కొన్ని ప్రాంతాల్లో పనులు పూర్తికాగా, మరికొన్ని చోట జరుగుతున్నాయి. మరిన్ని గ్రామాలకు రహదారుల కోసం ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం.

–చెట్టి పాల్గుణ, అరకు ఎమ్మెల్యే

ప్రభుత్వానికి కృతజ్ఞతలు



కొన్నేళ్లుగా నియోజకవర్గంలో జరగని అభివృద్ధి పనులు ప్రస్తుత ప్రభుత్వం వల్ల శరవేగంగా జరుగుతున్నాయి. ఎమ్మెల్యే పాల్గుణ చొరవతో శివారు గ్రామాల్లో సైతం మౌలిక వసతులు కల్పన జరుగుతోంది. ప్రభుత్వానికి గిరిజనులంతా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం

– సమర్ధి నాబో, లోతేరు పంచాయతీ

ఉన్నత విద్య అభ్యసించాలి



.జి.మాడుగులలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్టీ కమిషన్ సభ్యుడు విశ్వేశ్వరరాజు



సచివాలయాన్ని సందర్శించిన ప్రజాప్రతినిధుల బృందం

జి.మాడుగుల: స్థానిక గురుకులం పాఠశాల, కళాశాలను ఎస్టీ కమిషన్ సభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజు శుక్రవారం సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ సక్రమంగా అమలుచేయాలని, మెరుగైన విద్యను అందించాలని అధ్యాపకులు, ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరాజును విద్యాలయాల యాజమాన్య సభ్యులు ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాళ్లు పారయ్య, శర్మ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

చింతూరు: ఏడుగురాళ్లపల్లిలోని ఆస్పత్రిని ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళీ, ఎంపీపీ సవలం అమల శుక్రవారం సందర్శించారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. మెరుగైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా జరిగిన సీమంతం కార్యక్రమంలో పాల్గొని గర్భిణులు, బాలింతలకు పోషకాహార కిట్లు అందజేశారు. తుమ్మల గ్రామ సచివాలయం సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయంలో వెటర్నరీ అసిస్టెంట్ మినహా సిబ్బంది లేకపోవడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులకు గైర్హాజరైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు. వైస్ ఎంపీపీ అర్జున్, సర్పంచులు నాగార్జున, సత్తిబాబు, కన్నారావు, అరుణ కుమారి, ప్రసాద్, రామారావు, సుబ్బమ్మ, సీడీపీవో విజయగౌరి, వైఎస్సార్‌సీపీ నాయకులు రామలింగారెడ్డి, ఖాదర్ షరీఫ్, కృష్ణ, బాబూరావు, తదితరులున్నారు.

రేపు రాయనపేటలో గడప గడపకు..

ఎటపాక: రాయనపేట గ్రామ సచివాలయం పరిధిలో ఆదివారం నిర్వహించే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి హాజరుకానున్నట్టు పార్టీ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

26న పి.యర్రగొండలో..

వై.రామవరం: పి.ఎర్రగొండ గ్రామ సచివాలయం పరిధిలోని కోకితగొంది, పి.యర్రగొండ తదితర గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొంటున్నారని ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ శ్రేణులు, అధికారులు తరలిరావాలని కోరారు.

చిన్నారుల చేయూత



సేకరించిన నగదును ఆకాష్‌కు అందజేస్తున్న సహచర విద్యార్థులు

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి ఎంపీపీ స్కూల్‌లో 4వ తరగతి చదువుతున్న చీడి పూర్ణ ఆకాష్ గుండె సమస్యతో బాధపడుతున్న సంగతి విదితమే. ఈ మేరకు పాఠశాలకు చెందిన విద్యార్థులు చందాల రూపంలో రూ.6,262 సేకరించారు. ఆయా సొమ్మును ఆకాష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. హెచ్ఎం తదితరులు వారిని అభినందించారు.

ఘాట్ రోడ్డులో లారీ బోల్తా



బోల్తాపడిన లారీ

మారేడుమిల్లి : మారేడుమిల్లి–చింతూరు ఘాట్ రోడ్డులో గురువారం రాత్రి ఓ లారీ బోల్తా పడింది. జైపూర్ నుంచి పెద్దాపురం గ్రామానికి ఊక లోడుతో వెళ్తున్న లారీ ఇజ్జలూరు జంక్షన్ వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. డ్రైవర్, క్లీనర్ లారీ నుండి బయటకు దూకేయడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఇరువైపులా భారీ వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. అనంతరం లారీని పక్కకు తీయడంతో యధావిధిగా రాకపోకలు సాగాయి.

విధుల్లో నిర్లక్ష్యం తగదు



గ్రామ సచివాలయంలో సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీదేవి

రంపచోడవరం: మారుమూల ప్రాంతాల నుంచి వైద్య సేవలు కోసం వచ్చే రోగులుకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని రంపచోడవరం ఎంపీపీ బందం శ్రీదేవి అన్నారు. మండలంలోని వాడపల్లి పీహెచ్‌సీని ఎంపీపీ బందం శ్రీదేవి శుక్రవారం సందర్శించారు. మెరుగైన వైద్య సేవలందించాలని సిబ్బందికి సూచించారు. బోలగొండ సచివాలయాన్ని సందర్శించి, సిబ్బంది సక్రమంగా పనిచేయాలని ఆదేశించారు. అర్హులకు పథకాలు అందించాలన్నారు. వాడపల్లి గ్రామంలో పర్యటించి స్థానిక సమస్యలను కలెక్టర్‌కు తెలియజేసి పరిష్కరిస్తామన్నారు. రోడ్డు పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు.వైస్ ఎంపీపీలు బాలకృష్ణ, కుమారి, ఎంపీటీసీలు మంగ, వెంకటేశ్వర్లు, కుంజం, సర్పంచ్‌లు విజయశాంతి, నేతలు రామకృష్ణదొర, రవి తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై పశువులుంటే గోశాలకు తరలిస్తాం

మారేడుమిల్లి: గ్రామంలో రహదారులపై పశువులు అవాసం ఉంటే గోశాలకు తరలిస్తామని, సర్పంచ్ జాకబ్ అన్నారు. వీడియో కాలనీలో ఇటీవల రోడ్డుపై మృతి చెందిన దూడ తొలగించకుండా యజమానాలు వదిలేయడంతో దుర్వాసన రావడంతో స్థానికులు ఫిర్యాదు చేశారు. సర్పంచ్ జాకబ్, వైస్ సర్పంచ్ వీరబాబు తదితరులు స్పందించి పొక్లెయిన్ సహాయంతో దూడ కళేబరాన్ని ఖననం చేయించారు. పశువుల ఆలన పాలన పట్టించుకోకుండా రోడ్డుపై వదిలేస్తే గోశాలకు తరలిస్తామని జాకబ్ పశువుల యజమానులకు హెచ్చరించారు.

రహదారి బాగు చేయాలి

అడ్డతీగల: అడ్డతీగల–ఏలేశ్వరం మధ్య రోడ్డు అధ్వానంగా ఉందని, ఉన్నతాధికారులు స్పందించి మరమ్మతు చేయాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. నాయకులు గణేశ్వరరావు మాట్లాడుతూ అధ్వాన రహదారితో ఇబ్బందులు పడుతున్నారన్నారు. భారీ వాహనాల రాకపోకలతో గోతులమయంగా మారిందని, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అధ్వాన రహదారిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు. దుర్గా ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు

ఎటపాక: ఎటపాక, కూనవరం మండలాల్లో నాన్ రెసిడెన్షియల్ స్పెషల్ ట్రైనింగ్ సెంటర్‌లో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని ఎంఈవో నీలి బాలరాజు శుక్రవారం తెలిపారు. ఎటపాక మండలంలో 15, కూనవరం మండలంలో 4 పోస్టులు ఉన్నాయని, బిఈడీ, డీఈడీ చదివిన ఎస్టీ అభ్యర్థులు అర్హులని తెలిపారు. దరఖాస్తులను ఆయా మండలాల ఎమ్మార్సీలలో ఈనెల 26 సాయంత్రం 5గంటల్లోగా అందజేయాలని కోరారు.

ప్రజా దర్బార్ పోస్టర్ ఆవిష్కరణ

ముంచంగిపుట్టు: పనసపుట్టు పంచాయతీ టిక్కరపడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నీలకంఠం ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై విస్తృత ప్రచారం చేస్తామన్నారు.

వైఎస్సార్ చేయూతతో ఆర్థిక భరోసా



లబ్ధిదారులతో ఎంపీపీ వెంకటలక్ష్మి తదితరులు

రాజవొమ్మంగి: ప్రభుత్వం అమలుచేస్తున్న వైఎస్సార్ చేయూత పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కలుగుతుందని ఎంపీపీ గోము వెంకటలక్ష్మి చెప్పారు. బడదనాంపల్లి సచివాలయాన్ని శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చేయూత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీటీసీ సభ్యురాలు లోవలక్ష్మి, ఏపీఎం ఆదినారాయణ, పంచాయతీ సెక్రటరీ కోటేశ్వరరావు, ఎఫ్‌పీఓ విజయరావు, వీబీకే వెంకటరమణ తదితరులున్నారు.

వ్యాయామ టీచర్ల సంఘం ఎన్నిక రేపు

సాక్షి, పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం(పీఇటీ, పీడీ) జిల్లా ఎన్నికలు 25న కొయ్యూరులో నిర్వహిస్తామని ఈ సంఘ జిల్లా సమన్వయకర్త సోమెలి సింహాచలం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10గంటలకు కొయ్యూరు గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఈ ఎన్నికలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఎన్నికల అధికారిగా పార్వతీపురం మన్యం జిల్లా కో–ఆర్డినేటర్ వాసుదేవరావు నాయుడు, ఎన్నికల పరిశీలకులుగా విజయనగరం జిల్లా అధ్యక్షుడు వెంకట్‌నాయుడులు వ్యవహరిస్తారని పేర్కొన్నారు. జిల్లాలోని పీఇటీలు, పీడీలు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

గిరిజనేతర కుటుంబంపై కేసు నమోదు చేయాలి

ముంచంగిపుట్టు:భూ బదలాయింపు చట్టాన్ని అతిక్రమిస్తూ నకిలీ గిరిజన కుల ధ్రువపత్రం ఉన్న గిరిజనేతర కుటుంబంపై ఎల్‌టీఆర్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. శ్రీను, త్రినాథ్ తదితరులున్నారు.

గడప గడపకు సంక్షేమ పథకాలు



కరకపల్లిలో పథకాల బ్రోచర్‌ను గ్రామస్తుడికి అందజేస్తున్న అరకు ఎంపీ మాధవి, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

జి.మాడుగుల: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ మూడేళ్ల ప్రభుత్వ పాలనలో ప్రతీ గడపను తలుపు తట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తోందని అరుకు ఎంపీ గొడ్డేటి మాధవి, ఏఎస్సార్ వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తెలిపారు. మండలంలో జి.మాడుగుల–2 గ్రామ సచివాలయంలో గల కరకపల్లి, దొబ్బులోవ గ్రామాల్లో శుక్రవారం రాత్రి 7గంటలు వరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంపీ, ఎమ్మెల్యేలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో గిరిజన మహిళలు పూలమాలలు వేసి హారతులిచ్చి ఘనంగా స్వాగతం పలికారు. శాలువలు కప్పి వారిని ఘనంగా సన్మానించారు. ఆయా గ్రామాల్లో 62 గడపలను సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, రోడ్ల సమస్యలు, రేషన్‌కార్డు తదితర సమస్యలను పలువురు వారికి విన్నవించారు. ఆయా సమస్యలను పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు.చేయూత పథకం ద్వారా వచ్చిన సొమ్ముతో చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకొని ఉపాధి పొందుతున్నట్టు పలువురు మహిళలు చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ మాధవి, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా సమ ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు. సుపరిపాలన అందిస్తూ దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్బ నరసింగరావు, వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ, మండల సర్పంచ్‌ల ఫోరం గౌరవాధ్యక్షుడు, అధ్యక్షుడు రాంబాబు, రామకృష్ణ, ఎంపీటీసీ సన్యాసిదొర, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మత్స్యకొండంనాయుడు, ఎంపీడీవో లోహిత్ జయసాగర్, ఈవోపీర్డీ రమేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విజయ్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కొండమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు కొండబాబు, వలసయ్య, బాబూరావు, రామకృష్ణ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యంతో చదవాలి



విద్యార్థులతో పరివర్తన నినాదాలు చేయిస్తున్న సీఐ దేముడుబాబు, ఇతర పోలీసులు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీఐ అశోక్ కుమార్

అరకులోయ: స్థానిక డిగ్రీ కాలేజీ ఆవరణలో పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా అరకు సీఐ జి.దేముడుబాబు విద్యార్థులకు ఉన్నత విద్య, ఉపాధి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని హితవుపలికారు. వ్యసనాలకు దూరంగా ఉంటామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించా

గూడెంకొత్తవీధి : స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాలలో చైల్డ్‌లైన్ సంస్థ ఆధ్వర్యంలో బాలికల హక్కులు, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు సీఐ అశోక్‌కుమార్ అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. ఎస్ఐ అప్పలసూరి, హెచ్‌ఎం గణేశ్వరరావు, చైల్డ్‌లైన్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: కొమ్మంగి పంచాయతీ లొరింతాడలో గ్రామస్తులతో ఎస్ఐ షరీఫ్‌అలీ శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆన్‌లైన్ మోసాలు, అత్యాచారాలు, బాల్య వివాహాల తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు.

నాడు–నేడు పనులకు శంకుస్థాపన



బడదనాంపల్లిలో ఎంపీపీ పాఠశాలలో పనులకు భూమిపూజ ప్రజాప్రతినిధులు



పెదవలసలో పనులకు శంకుస్థాపన చేస్తున్న నాయకులు

రాజవొమ్మంగి: బడదనాంపల్లి ఎంపీపీ పాఠశాలలో నాడు–నేడు ద్వారా చేపడుతున్న పనులకు ఎంపీపీ గోము వెంకటలక్ష్మి శుక్రవారం భూమి పూజ చేశారు. నాడు–నేడు పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. సర్పంచ్ లక్ష్మీదుర్గ, ఎంపీటీసీ లోవలక్ష్మి, ఎస్ఎంసీ చైర్మన్ రాజు, నాయకుడు వెంకటేష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: పెదవలస ఆశ్రమ పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి పనులకు వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్ కృష్ణ వంశీ తదితరులు భూమి పూజ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్, సర్పంచ్ రామకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ ప్రసాద్, ఎంఈవో చంద్రశేఖర్, వైస్ సర్పంచ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: వనుగుమ్మ పంచాయతీ పనస, సండగ గ్రామాల్లో పాఠశాలల్లో నాడు–నేడు ద్వారా చేపట్టనున్న బోరు, పాఠశాల భవనం పనులను సర్పంచ్ కిరసాని మిల్కి తదితరులు శుక్రవారం ప్రారంభించారు. ఏజెన్సీలో అన్ని పాఠశాలల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కమిటీ చైర్మన్ గోవింద్, హెచ్‌ఎం ధనపతి, నేతలు నీలకంఠం, దేవా తదితరులు పాల్గొన్నారు.

పెడతమామిడిలో పశు వైద్య శిబిరం



శిబిరాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్ మరిడమ్మ

గంగవరం : నెల్లిపూడి గ్రామీణ పశువైద్య శాఖ జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ పి.అప్పన్నబాబు ఆధ్వర్యంలో పిడతమామిడి గ్రామంలో పశువైద్య శిబిరాన్ని సర్పంచ్ మరిడమ్మ శుక్రవారం ప్రారంభించారు. పశువులు, గొర్రెలు, మేకలకు వ్యాధి నిరోధక టీకాలను సిబ్బంది వేశారు. కీర్తన, బషీర్, ప్రశాంతి, నాగేశ్వరరావు, గౌతమ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఈ–పంట నమోదు తప్పనిసరి



అవగాహన కల్పిస్తున్న ఏవో మధుసూదనరావు

గూడెంకొత్తవీధి: దామనాపల్లి పంచాయతీలో పలు గ్రామాలను ఏవో మధుసూదనరావు పర్యటించి, ఈ–పంట నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పొందేందుకు గిరిజన రైతులందరూ ఈ–పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. నమోదుకు రెండు రోజులు ఉందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉద్యానవన పంటలపై అవగాహన



మాట్లాడుతున్న ఎంపీపీ ఆనందరావు

వై.రామవరం: చవిటిదిబ్బలు గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం ఐటీడీఏ హార్టికల్చర్ అధికారి కె.చిట్టిబాబు అధ్యక్షతన నిర్వహించిన ఉద్యానవన పంటలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీపీ కడబాల ఆనందరావు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాజశేఖర్ మాట్లాడుతూ రైతులు యాజమాన్య పద్ధతులు, సాంకేతిక పద్ధతులతో సాగుచేసి అధిక దిగబడి సాధించాలన్నారు. పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

సమయపాలన తప్పనిసరి

చింతపల్లిరూరల్: లంబసింగి సచివాలయాన్ని ఎంపీడీవో సీతయ్య శుక్రవారం సందర్శించి, రికార్డులు తనిఖీ చేశారు. పలువురు ఉద్యోగులు సమయానికి హాజరుకాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.సకాలంలో విధులకు హాజరు కాని వారికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు.

భవన నిర్మాణానికి కృషి

అనంతగిరి: మండల కేంద్రంలోని ఏజెన్సీ పాస్టర్ల ఫెలోషిప్(ఏజీపీడబ్ల్యూఎస్) భవన నిర్మాణానికి సంబంధించి స్థలం కేటాయింపుపై రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని జెడ్పీటీసీ గంగరాజు చెప్పారు. పాస్టర్లు కుమార్, పీటర్ తదితరులు ఆయనను కలిసి భవనం కోసం వినతిపత్రం ఇచ్చారు.